# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



సోమవారం 08 సెప్టెంబర్ 2025


## కిటకిటలాడిన గంగమ్మ ఆలయం...

లక్కిరెడ్డిపల్లి ; సెప్టెంబర్ 07 ప్రభాతవార్త



గంగమ్మ దేవత వర్షాలు కురిపించి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లి అంటూ ఆదివారం గంగమ్మ దేవతకి వేలాది మంది భక్తులు బోనాలు సమర్పించి, తలనీలాలు అర్పించారు.కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయంకి భక్తులు తరలి రావడంతో క్యులైన్ లలో అమ్మ వారి దర్శనం కొరకు భక్తులు వేచి ఉన్నారు.భక్తులకు తాగునీరు ఇబ్బందులు తప్ప లేదు.ఆలయ ప్రాంగణం భక్తులతో రద్దీగా మారి చిన్న పాటి జాతరను తలపించింద ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. చుట్టూ ప్రక్క ప్రాంతాల వారు కాకుండా, యితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఆలయ పూజారులు చెల్లు గంగన్న సురేంద్ర వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ పాలేటి గంగమ్మకు బోనాలు సమర్పణ

మదనపల్లె, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

మండలంలో తెట్టు గ్రామం పూజారివారిపల్లె వద్ద ఉన్న తెట్టు శ్రీ పాలేటి గంగమ్మ అమ్మవారికి ఆదివారం పూజారివారిపల్లె మహిళలు బోనాలు సమర్పించారు. ఉదయం 11గంటలకు మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం అక్కడ సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు సస్యశ్యామలంగా పండాలని కోరుతూ అమ్మవారికి మొక్కుబడులు చెల్లించారు. ఆలయ ధర్మకర్త పూజారి అంజి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో సుమారు 200కుటుంబాలు మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు.



# అరటి రైతుల ఆక్రందనలు



### అరటి కీ మూడు రూపాయలకు దిక్కులేదు

### చంద్రన్నా...ఈ దోపిడీ చూడన్నా...

### కాయలు బాగుంటే కిలో 6... లేదంటే 3

రాజంపేట సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

నిన్నటి వరకు బొప్పాయి రైతుల గోడు.. నేడు అరటి రైతుల ఆక్రందనలు. కనీస గిట్టుబాటు ధర కూడా లేదని రైతులు తల పట్టుకుంటున్నారు. దళార్లు రైతులను దోచుకుంటున్నారు.15 రోజుల క్రితం 15 రూపాయలు పలికిన కిలో అరటికాయలు నేడు మూడు నుంచి ఆరుకు మాత్రమే పలకడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇదేమి దోపిడీ అని నెత్తి నోరు కొట్టుకుంటున్నారు. చిట్వేలి ప్రాంతానికి చెందిన ఓ రైతు తన ఖాతాతో సహా కిలో మూడు రూపాయలు లెక్కన కొనుగోలు చేసినట్లు బుక్ లో రాసిన పత్రాన్నిఖి వార్తఖి కు పంపారు. ఈ కాయలు రెండో కోతవి కూడా అయి ఉండవచ్చు. అయితే మాత్రం కిలో మూడు రూపాయలు ఏమిటనీ ఆ రైతు ప్రశ్నించాడు. బొప్పాయి రైతులు కనీసం 6 నుంచి 8 ఇస్తున్నారు. మా పరిస్థితి ఏమిటి ఇంత ఘోరమా.. చంద్రన్నా మీరే స్పందించాలి అంటున్నాడు. గిట్టుబాటు ధర ఇంత ఘోరమా అని అని గోడు గోడు మంటున్నాడు. రాజంపేట నియోజకవర్గంలో రాజంపేట ,నందలూరు, ఒంటిమిట్ట, రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట, ఓబులవారిపల్లె, రైల్వే కోడూరు, చిట్వేలి ,పెనగలూరు మండలాల్లో 11వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఉత్తరాది వ్యాపారులతో పాటు తమిళనాడు వ్యాపారులు కూడా రైతులు నుంచి అరటికాయలు కొనుగోలు చేస్తున్నారు. అధికంగా ఢిల్లీ ప్రాంతానికి చెందిన వ్యాపారులు అరటికాయలు ఎగుమతి చేస్తున్నారు. ఈ ఏడాది అరటి రైతులు గత రెండు నెలల కాలంలో 15 నుంచి 25 రూపాయల వరకు కూడా పచ్చరటి రేటు పలికింది. అకస్మాత్తుగా గత నాలుగైదు రోజుల్లో ఒక్కసారిగా అరటి రేటు పడిపోయింది. ఢిల్లీ వ్యాపారులు బాక్సుల్లో అయితే కిలో ఆరు రూపాయలు తీసుకుంటున్నారు. స్థానిక వ్యాపారులు, కొందరు దళారులు మూడు రూపాయలు ఎక్కువ అంటే నాలుగు రూపాయలు కూడా రావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. అధికార యంత్రాంగం అరటి రేటు విచారించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పని చేసినవారికి సముచితస్థానం

### రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు



జగన్మోహన్ రాజును సన్మానించిన కూచివారిపల్లె టిడిపి నేతలు

రాజంపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఉంటుందని రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్రాజు అన్నారు. పార్టీకి విధేయతగా ఉన్నవారికి ఎప్పటికైనా అందలం తప్పక దక్కుతుందని భరోసా ఇచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కూచివారిపల్లె నేతలంతా ఏకమై జగన్మోహన్ రాజు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూచువారిపల్లి గ్రామం టిడిపికి కంచుకోట అన్నారు. అలాంటి గ్రామానికి గ్రామ ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు హాజరై కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలపై హర్షం వ్యక్తం చేస్తూ, రాజంపేట టిడిపి ఇన్చార్జిగా అందరివాడు, కార్యకర్తలకు అండగా ఉండే నాయకున్నీ అధిష్టానం నిర్ణయించడం తమకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అలాగే టిడిపి ఇన్చార్జ్ చమర్తి ఆధ్వర్యంలో రాజంపేటలో టిడిపి విజయానికి మరింతగా కృషి చేస్తామని తెలియజేస్తూ ఆయనను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ తెలుగుదేశం అండగా ఉన్న ప్రతి గ్రామాన్ని, ప్రతి నాయకుడిని, ఈ కార్యకర్తను సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటామని, కూచి వారి పల్లి గ్రామం ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరిని కలుపుకుని పోయి టిడిపి జెండా ఎగరవేసేందుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు రామ నర్సింహులు, టెక్కో మల్లికార్జున్ ,అమ్మినేని వెంకటయ్య, అజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.అలాగే నందలూరు మండలం కుంపిణీపురం గ్రామంలో జగన్మోహన్ రాజు పర్యటించారు. స్థానిక పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జగన్నాథంతోపాటు మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు కూడా ఆయన వెంట పర్యటించారు. ఆత్మీయ సమావేశంలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి సమస్య పరిష్కారం తన బాధ్యత అంటూ ప్రజలకు హామీ ఇచ్చారు.కుంపీణీపురం గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల సుబ్బరాయుడు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, నందలూరు మండల టిడిపి అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, అమ్మినేని విజయ్, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్, పరశురాం నాయుడు, రాము యాదవ్,గ్రామ టిడిపి అధ్యక్షులు గణపతి సుధాకర్ రాయల్, కన్వీనర్ గణపతి భాస్కర్ రాయల్, గ్రామ ప్రధాన కార్యదర్శి సాయి మహేశ్వరి రాయల్, కోనేటి శివ రాయల్, చెరువులపల్లి హరి బాబు, సాయి వెంకట నరసయ్య, చింతకాయల నరసింహులు, నువ్వుల శివయ్య, పల్లిపాటి నరేష్, పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మామిడి.... నష్టాలే దిగుబడి..

- వందల ఎకరాల్లో మామిడి చెట్లు నరికివేత....
- ఉద్యానవన పంటలపై మొగ్గుచూపుతున్న రైతన్నలు....
- 30 సంవత్సరాలుగా సాగు చేసి పసిబిడ్డలా పెంచిన మామిడి చెట్లను నరికి వేస్తుంటే....
- కన్నీరు పెట్టుకుంటున్నా రైతన్నలు...
- మామిడికాయలు ధరలు లేకనే ఈ పరిస్థితి....





మామిడి చెట్లను నరికివేసిన దృశ్యం

ఓబులవారిపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

రైల్వే కోడూరు నియోజకవర్గంలో అధికంగా సాగు చేస్తున్న మామిడి పంటలను రైతన్నలు సొంత బిడ్డల్లా చెట్లను పెంచారు గత 50 సంవత్సరాలుగా సాగు చేస్తున్న మామిడి పంట సాగును దైవంగా భావించారు అయితే 2025 సంవత్సరంలో దాదాపుగా దుక్కి దుండిన పంటకు వేసిన ఎరువులు కూడా గిట్టుబాటు ధరలు లేకపోవడంతో విసుకుచింది చిట్వేలి ఓబులవారిపల్లి పుల్లంపేట పెనగలూరు కోడూరు ప్రాంతాలలో కొన్ని పంచాయితీలలో మామిడి చెట్లను నరికి వేస్తున్నారు వీటికి అంతటికి కారణం ప్రతి ఏడాది నష్టాలు భరించలేని మామిడి రైతులు నిలువునా తోటలని నరికేస్తున్నారు. ప్రత్యామ్ మాయ పంటల వైపు దృష్టిసాదిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఏటా వెంటాడుతున్నాయి మధురుఫలంగా పిలిచే మామిడిపండు మనోవేదనలను మిగిల్చి రైతుల ఆత్మహత్యలకు దారితీస్తున్నా. గిట్టుబాటు కానీ ధరలతో ఏటేటా గిలగిలా కొట్టుకుంటున్నారు. రైల్వే కోడూరు వాణిజ్య పంటలకు కేంద్ర. అందులోనూ మామిడి ప్రథమ స్థానం అట్లాంటి ప్రాంతంలో తోటల సాగు విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఈ ఏడాది ఎక్కువగా నరికేస్తున్నారు ప్రతిసారి అకాల దెబ్బ వీధులు గాలులు తీవ్ర నష్టాలను మిగిల్చుతున్నాయి సీజన్ ప్రారంభానికి ముందే నష్టాలు మొదల. ఆరుగాలం కష్టపడ్డ రైతన్న అప్పులు ఊపులో కూరుకు పోతున్నాడు. దీనికి తోడు తెగుళ్లు కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. గడిచిన దశాబ్ద కాలంగా నష్టాలు రివాజుగా మారి మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు దళారులు బెడద ఎక్కువ 2020లో వచ్చిన కరోనా మహమ్మారి కోలుకోలేని దెబ్బ తీసింది. ప్రపంచ మార్కెట్లో మంచి డిమాండ్ ఉండే ఆంధ్ర మామిడి కి 2022లో మొదలైన ఉక్రెయిన్ రష్యా యుద్ధం వల్ల మరింత కుంగుబాటుకు దారితీసింది. ఇండియా మామిడిని అమెరికా తిరస్కరించింది కర్ణుడు చావుకు సవా లక్షణ కారణాలు అనేకం అన్నట్లు నష్టాలు, కష్టాలు తప్పడం లేదు ప్రభుత్వం ఉద్యానవన శాఖ ద్వారా మామిడి సాగుకు 100!! సబ్సిడీ ఇస్తున్నప్పటికీ సాగు చేయడానికి రైతులు ముందుకు రాని పరిస్థితి నెలకొంది ఇంత గడ్డుకాలం గతంలో ఎప్పుడూ లేదని అంటున్నా. ఇప్పటికే 500 ఎకరాలపై మామిడి తొలగించారు బొప్పాయి అరటి ప్రత్యేకంగా సాగుతున్నారు ఉద్యాన శాఖ . అధికారులు చెప్పిన రైతులు వినే పరిస్థితిలో లేరు పూత పూస్తుంది దిగుబడి తగ్గుతుంది నిపుణులను సంప్రదిస్తే వాతావరణ ప్రభావం అనడంతో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో అప్పులు ఇచ్చిన వారి పోరు పడలేక అజ్ఞాతంలో దుర్గంగా గడపాల్చి వస్తుందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు కోడూరు చిట్వేలి ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న బీపీ రాజు పల్లి గ్రామం పంచాయతీల పరిధిలో రైతులు మామిడి తోటలను నరికేశారు అదే విధంగా కందులు వారి పల్లి ఓబులవారిపల్లి మండలంలో చిట్వేలి పెనగలూరు పుల్లంపేట మండలాల్లో అధికంగా మామిడి సాగు తోటలు చేస్తున్నారు అయినా ఎంతో ప్రీతిగా మామిడి చెట్లను సాగి నరికి వేస్తుంటే కన్నీరు మున్నీరుగా కుటుంబ సభ్యులు మరో పక్క రోదిస్తున్నప్పటికీ ఇంటి యజమాని అప్పులు భరించలేక ఉద్యానవన పంటల సాగు చేయాలని ఉద్దేశంతో ఇలా చేస్తున్నామని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు కొంతమంది రైతులతో ప్రభాతవార్త ముచ్చటించగా రైతులు తీవ్ర ఆందోళనలోనూ ఆవేదనలో ఉన్నారని తెలుస్తుంది ఏది ఏమైనా అప్పులు బాధ భరించలేక మామిడి తోటల్లో నష్టాలు ఉండి అప్పులు చేసుకొని అప్పులు వారి దెబ్బకు ఏమి చేయాలో తోచక ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఉద్యానవన పంటలే మాకు దిక్కు అనే ఉద్దేశంతో మామిడి చెట్ల నడుపుతున్నామన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

జమ్మలమడుగు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:



మైలవరం మండలం దన్నవాడ గ్రామానికి చెందిన మద్దిరాల చెన్నప్ప(52) అనే రైతు అప్పుల బాధ తాళలేక ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని బంధువుల వివరాల ప్రకారం మృతుడు గత మూడు సంవత్సరాల నుంచి పంటలో సరైన దిగుబడి రాకపోవడం వచ్చిన వాటికి గిట్టుబాటు ధర లేకపోవడం వలన అప్పులు విపరీతంగా పెరిగాయన్నారు. అప్పుల తాకిడికి శనివారం సాయంత్రం నుంచి కనపడకపోవడం వలన బంధువుల ఇళ్లకు, చుట్టుపక్కల ప్రదేశాలలో వెతకడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయాన్నే పొలం వద్ద గల రాళ్ల గుట్టలలో పురుగుల మందు తాగి చనిపోయి ఉండడాన్ని గమనించి దగ్గర్లో ఉన్న పోలీసు స్టేషనుకు ఫిర్యాదు చేశామన్నారు. వెంటనే ఎస్సై ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మయ్య వచ్చి వివరాలను తీసుకొని వెళ్లారన్నారు. మృతునికి ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కూతురుకు వివాహం అయ్యింది. అనంతరం మద్దిరాల చెన్నప్ప మృతదేహాన్ని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేశారు. ఆ మేంకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. మైలవరం మండలం మహిళా నాయకురాలు దన్నవాడ అల్లె ప్రభావతమ్మ, చెన్నప్ప మృతదేహాన్ని ఆసుపత్రి వద్దకు చేరుకొని చూశారు. మృతదేహానికి నివాళులర్పించారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు.

## సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు

సుండుపల్లె, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త :



మండల పరిధిలోని సుండుపల్లె రాయచోటికి వెళ్లే రహదారిలో పూర్తిగా దెబ్బతిన్న రోడ్డును పలు మార్లు పై అధికారులకు వినతి పత్రం అందజేసిన పట్టించుకోక పోవడంతో ప్రయోజనం లేదని వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో రాయవరం సర్పంచ్ షరీఫ్ మాన తత్వం చాటుకొని సుండుపల్లి నుంచి రాయచోటి కి వెళ్లే రహదారిలో పూర్తిగా దెబ్బతిన్న రోడ్డును రాయవరం సర్పంచ్ షరీఫ్ స్వయంగా తన సొంత నిధులతో గుంతలు ఏర్పడ్డ రోడ్డును జెసిబి సహాయంతో అలాగే ఆర్ఎండి అధికారుల సహాయంతో రోడ్డు మరమ్మతు పనులను చేపట్టారు. సుండుపల్లి నుండి రాయచోటికి వెళ్లే రోడ్డు చూస్తే చాలా ఘోరంగా ఉంది వాహనదారులు వెళ్లడానికే తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మంచి మనసుతో ముందుకొచ్చి సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన రాయవరం సర్పంచ్ షరీఫ్ కు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# కోటపాడు సమీపంలో కృష్ణ జలాల సవ్వడి

### కనువిందు చేస్తున్న కృష్ణా జలాలు... ఎకో టూరిజం పై ప్రభుత్వం దృష్టి సారిస్తే...

రాజంపేట సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ఎక్కడ శ్రీశైలం... ఎక్కడ కోటపాడు.. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది .పరమేశ్వరుని పాదాల చెంత నుంచి మూడు జిల్లాల మీదుగా సవ్వడి చేస్తోంది. గత 25 రోజులుగా శ్రీశైలం ప్రాజెక్టుకు వరద వస్తూనే ఉండడం, కుందూ నది పరవళ్ళు ప్రవహించడంతో కృష్ణా జలాలు పోటెత్తుతున్నాయి. గత 20 రోజుల వ్యవధిలో జిల్లా నుంచి నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు, కండలేరు ప్రాజెక్టుకు 20 టీఎంసీల వరద నీరు వెళ్లిందంటే అతిశయోక్తి కాదు. గండికోట నుంచి మైలవరం మీదుగా ప్రతిరోజు దాదాపు 15 రోజులుగా 10 పదివేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. కుందు జలాలు కృష్ణా జలాలు కలిపి కడప సమీపంలోని ఆది నిమ్మాయ పల్లె ఆనకట్ట వద్ద ఒక దశలో 32వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కూడా కనిపించింది. ఇక్కడి నుంచి పెన్నా నది మీదుగా వరద నీరు సోమశిలకు చేరుతుంది. సోమశిలలో నిల్వ పుతున్న నీరంతా వెనుక జలాల రూపంలోఒంటిమిట్ట, సిద్ధవటం, నందలూరు, అట్లూరు మండలాల సరిహద్దులను తాకుతోంది.ఆదివారం సోమశిల ప్రాజెక్టులో 68. 15 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో వెలుగజలాలు ఒంటిమిట్ట మండల పరిధిలోని కోటపాడు, బంగారుపల్లె, కుడమలూరు, ఇబ్రహీంపేట ప్రాంతాలకు ఇప్పుడిప్పుడే చేరుతుంది. కోటపాడు వద్ద నుంచి కృష్ణా జలాలు కనువిందు చేస్తున్నాయి. బీచ్ లను మరిపించేలా చేస్తున్నాయి. కోటపాడు వద్ద ఎకో టూరిజం చేపట్టినట్లయితే పర్యాటకులను ఆకర్షించవచ్చు. ఇప్పటికే కొంతవరకు పనులు జరిగిన నేపథ్యంలో మిగతా పనులు పూర్తి చేసినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి.



కోటపాడు సమీపంలో బీచ్ లాగా వెనుక జలాలు



కడప నెల్లూరు సరిహద్దుల్లో కృష్ణా జలాల సవ్వడి

## రైతులకు అందుబాటులో 45 టన్నుల యూరియా

దువ్వూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:



మండల పరిధిలో కేసీ కాలువ, దువ్వూరు, చింతకుంట చెరువుల కింద రైతులు సాగు చేసిన వరి పంటకు గాను 45 టన్నుల యూరియా మండలంలో అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి అమర్ నాధ్ రెడ్డి తెలిపారు. ఈ నెల మొదటి సీజన్ కు గాను సుమారు 75 టన్నుల యూరియా మండలానికి కేటాయించిందని ప్రస్తుతం ఆదివారం సాయంత్రానికి 45 టన్నుల యూరియా వివిధ రసాయనిక ఎరువుల దుకాణాలకు చేరిందన్నారు. ఇందులో దువ్వూరులో సుమారు 20 టన్నులు అలాగే అన్నపు సాత్రపల్లె, కృష్ణంపల్లె రైతు సేవా కేంద్రాలకు 20 టన్నులు యూరియా చేరిందన్నారు. ఈ యూరియా పంపిణిని పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, ప్రైవేటు దుకాణాల వద్ద కూడా, రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఉండి ప్రతి పట్టాదారు పాసు పుస్తకానికి పొలం విస్తీర్ణాన్ని బట్టి యూరియా పంపిణీ చేస్తారన్నారు. రైతులు ప్రశాంతంగా వచ్చి యూరియా తీసుకువెళ్లాలని సూచించారు. ఆ విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# వాసవి క్లబ్ బెస్ట్ అధ్యక్షులుగా అవార్డు అందుకున్న అనుమలశెట్టి సిద్దయ్య

## వనిత క్లబ్ బెస్ట్ అధ్యక్షురాలుగా చింతకుంట ధనలక్ష్మి... సిద్దయ్య సేవలను అభినందించిన పలువురు వైశ్యులు







**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 07 ప్రభాతవార్త :**
బద్వేల్ పట్టణంలో గత సంవత్స్నర కాలంగా వాసవి క్లబ్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అనుమలశెట్టి సిద్దయ్య పలువురు దాతల సహాయ సహకారాలతో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టి నిరుపేద ఆర్యవైశ్యులను గుర్తించి వారికి అవసరమైన అమృత కలశం సరుకులు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రి వితరణ, వాసవి క్లబ్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి వేడుకలు, మరియు రకరకాల అనేక సేవలు అందించి పలువురి మన్ననలు పొందిన వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య సేవలను గుర్తించి ఆదివారం ప్రొద్దుటూరులో జరిగిన కాసంశెట్టి విమల సుధాకర్ రీకాన్ ప్రోగ్రాంలో వాసవి క్లబ్ బెస్ట్ అధ్యక్షులుగా అనుమలశెట్టి సిద్దయ్య అవార్డును అందుకోవడం పట్ల బద్వేల్ పట్టణంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, వ్యాపారస్తులు సిద్దయ్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ గ్రూప్ ఎం డి కె.వి సుబ్బారావు, సుభాష్, సరస్వతీ పతకం ఇంచార్జ్ చాటకొండు వెంకటసుబ్బయ్య, జోన్ చైర్మన్ మేధా హల్లు భార్గవ్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు తిరివీధి మురళీకృష్ణ, మాజీ ట్రెజరర్ పెసల సుధాకర్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, తులసి వసుంధర, ఉరిమి పద్మావతి, బచ్చు వెంకట సందీప్ కుమార్, బైసాని సుమంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రెటరీగా బచ్చు వెంకట సందీప్ కుమార్, ట్రెజరర్ బైసాని సుమంత్ లు అవార్డులు అందుకోవడం జరిగింది.

**వనితా క్లబ్ బెస్ట్ అధ్యక్షురాలుగా చింతకుంట ధనలక్ష్మి :**
బద్వేల్ పట్టణంలోని చింతకుంట ధనలక్ష్మి బెస్ట్ వనిత క్లబ్ అధ్యక్షురాలుగా అవార్డు అందుకోవడంలో పలువురు ఆమె సేవలను ప్రశంసించారు, ప్రొద్దుటూరు నగరంలో ఆదివారం జరిగిన కాసంశెట్టి విమల సుధాకర్ రికార్డ్ ప్రోగ్రాంలో బద్వేల్ పట్టణానికి చెందిన వాసవి క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మికి బెస్ట్ అధ్యక్షులుగా వారి చేతుల మీదుగా అవార్డు ఇస్తూ వారి సేవలను అభినందించారు, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా సంవత్సరం కాలం పరిధిలో అనేక సేవా కార్యక్రమాలను ధనలక్ష్మి చేపట్టి పలువురు మన్ననలు పొందారున్నారు, వారి సేవలను గుర్తించి ప్రొద్దుటూరు నగరంలో జరిగిన ఓ ప్రోగ్రాంలో బెస్ట్ అవార్డు అందుకోవడం జరిగింది. అవార్డు అందుకున్న వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి పట్టణంలోని పలువురు అపార్ట్మెంట్ వాసులు ఆర్యవైశ్య ప్రముఖులు నాయకులు మహిళా సంఘం వారు పలువురు ఆమె సేవలను అభినందించారు రాబోవు రోజుల్లో కూడా ఇటువంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని పలు ఆకాంక్షించారు, అలాగే వనిత క్లబ్ సెక్రెటరీ తులసి వసుంధర, ట్రెజరర్ ఉరిమి పద్మ లకు వారి చేతుల మీదుగా అవార్డులను అందుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో కొండపల్లి దేవి, దేవతి లలిత, మెంటా లక్ష్మి నారాయణమ్మ చింతకుంట ధనలక్ష్మి తో పాటు పలువురు పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి వారోత్సవాలలో భాగంగా 7,వ రోజు మానసిక వికలాంగుడికి ఒక గొడుగు ఒక జత బట్టలు ఇవ్వడం జరిగింది. నిరుపేద వైశ్యులకు అనేక రకాలుగా సేవలు అందించడమే వాసవి క్లబ్ లక్ష్యమని అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి తెలిపారు, ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## భగవద్గీత ప్రవచన సప్తాహ కార్యక్రమం ప్రారంభం



**గోపవరం. సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
రామకృష్ణ సేవా సమితి బద్వేల్ వారి ఆధ్వర్యంలో స్థానిక రాజపూడి నాగభూషణం ఫంక్షన్ హాల్ నందు భగవద్గీత ప్రవచన సప్తాహ కార్యక్రమం ఆదివారం సాయంకాలం ఆరు గంటలకు మొదలైనది చిన్మయా మిషన్ కడప శాఖ అధ్యక్షులు అయిన స్వామి తురియానంద సరస్వతి వారిచే ప్రవచన కార్యక్రమం జరుపబడినది. స్వామివారు తమ ప్రవచనంలో భగవద్గీత మన భారతీయుల తరతరాల తరగని ఆధ్యాత్మిక ఆస్తి విజ్ఞానాల ఖని. మనిషి నిత్యజీవితంలో పుట్టుక నుండి మరణం వరకు ఎలా నడుచుకోవాలి ఎలా ఉంటే కష్టాలను ఎదుర్కొని విజయాలను సాధిస్తారో భగవద్గీత సవివరంగా చెపోయినది. దానిని ఆకలింపు చేసుకోవడంలో ఈ తరం వారు వెనుకబడుతున్నారని స్వామివారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉద్దేశ్యముతో సరళమైన భాషలో కథల రూపంలో గీతా సారాన్ని ప్రజలకు స్వామివారి బోధించారు. మమకారం ఉంటే ఏ పనైనా సాధించలేం విషయం పట్ల మమకారం ఉంటే వ్యతిరేక ఫలితాన్ని స్వాగతించలేదు అనుకూల వ్యతిరేక ఫలితాలను యథాలాపంగా స్వీకరిస్తే సమస్యలను ఎదుర్కొనే శక్తిని తెచ్చుకోవచ్చని బోధించారు ఈ విధంగా భగవద్గీతను అర్థం చేసుకుంటే జీవితము ఒడిదుడుకులు లేకుండా సాగిపోతుందని స్వామివారు బోధించారు మిగతా గొప్ప గొప్ప విషయాలను తదుపరి ఆరు రోజుల్లో తెలుసుకుంటామని సెలవిచ్చారు. కార్యక్రమంలో అన్నమాచార్య కళానికేతన్ వారు ఓబులేసు టీచర్ గారి సారథ్యంలో అన్నమాచార్య కీర్తనలను ఆలపించారు కార్యక్రమం మిగతా ఆరు రోజులు జరుగును మంచి విషయాలు అందరూ తెలుసుకోవాలని కావున ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కార్యనిర్వాహకులు పత్రికాముఖంగా కోరింది ప్రవచన కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి కార్యవర్గ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణ ప్రొఫెసర్ దిలీప్ గుప్తా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రామాంజనేయరెడ్డి కొండపల్లి సుభాష్ నందగోపాల్ రెడ్డి, కృష్ణ మరియు బద్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షురాలు కటారు కిరణ్ కుమారి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట



ఆలయం వద్ద హెచ్చరికలు జారీ చేస్తున్న సిఐ ఎస్ఐ గ్రామస్తులు

**పీలేరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**
మండలం, తలపుల పంచాయతిలోని చింతలబైలు దగ్గర వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్ర శ్రీ మద్గుండాల మల్లేశ్వర స్వామి ఆలయ పరిసరాలలో అన్యమతస్తులు చేస్తున్న అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకున్న గ్రామస్థులు. ఈ దేవాలయ ప్రతిష్టను దెబ్బతీసేలా కొందరు పరిసర ప్రాంతాలలో మద్యం సేవించడం, మాంసాహారం వండటం మరియు భుజించడం మరియు ప్రేమికుల వికృత చేష్టలు చేస్తున్నారు. ఎన్నిసార్లు విన్నవించినా వారు పెడచెవిన పెడుతుండటంతో రక్షణ శాఖ వారికి తెలియజేయడం జరిగింది. అలాగే సూచీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇకమీదట ఇలా జరగకుండా ఆదివారం ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రపరచడం మరియు అందరికీ తెలిసేలా మీడియాకు తెలియజేయమని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆలయ కమిటి చైర్మన్ మురళి, పీలేరు పట్టణ సీఐ యుగంధర్, లోకేష్, గ్రామస్తులు దామోదర్ రెడ్డి, హరికృష్ణ, భగత్, శ్రీ రాజశేఖర్, శ్రీ ఏడుకొండలు, ద్వారక, సునీల్ కుమార్ రెడ్డి, నవీన్, హరి అన్నగారు మల్లికార్జున నాగరాజు, రాజా రెడ్డి, విజయ్, చుట్టు ప్రక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీలో బలిజలకు సమూచిత స్థానం..




**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో బలిజ సామాజిక వర్గానికి సముచిత స్థానాలు దక్కాయని వైకాపా జిల్లా నాయకుడు దాసరి శివప్రసాద్ అన్నారు. పార్టీ పదవులు, మంత్రులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ నెంబర్లు గా బలిజ సామాజిక వర్గం వారికి పదవులు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. కానీ టిడిపిలో మాత్రం బలిజలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. ఆదివారం కడపలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసీపీలో ఉన్నప్పుడు కోఆప్షన్ పదవి అనుభవించి టిడిపిలోకి వెళ్లి వైసిపి నాయకుల పై బండి బాబు విమర్శలు చేయడం తగదన్నారు. పార్టీలు మారడం మా నైజం కాదన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కిరణ్, రెడ్డి ప్రసాద్, సుదర్శన్, పత్తి రాజేశ్వరి, సింధు, సాయి దత్త, మల్లీశ్వరి పాల్గొన్నారు.

## వేంపల్లి గ్రామపంచాయతీకి చంద్రగ్రహణం

**వేంపల్లి: సెప్టెంబర్ 07 (ప్రభాత వార్త):**



వైయస్సార్ కడప జిల్లా వేంపల్లి గ్రామ పంచాయతీకి గత ఐదు నెలలుగా కార్యదర్శి, లేక ప్రజలు అనేక సమస్యలతో పరిష్కారం లభించకపోవడంతో ప్రజల పరిష్కారం కోసం ఉన్నత అధికారులు నూతన ఇన్చార్జిలను ఏర్పాటు చేసిన పట్టుమని పది రోజులు కూడా గడవకముందే పట్టణ పంచాయతీ నుండి వివిధ రకాల సాకులు చెప్పి వెళ్ళిపోతున్నారు. కారణం మేజర్ పంచాయతీ కి చంద్రగ్రహణం పట్టిందనే అభియోగాలు రోజురోజుకు ప్రజలలో ఊహగణాలు అధిక మవుతున్నాయని చెప్పకనే చెప్పొచ్చు.అందుకు నిదర్శనం నెలలు గడుస్తున్న ఇంతవరకు కార్యదర్శిని నియ మించలేకపోవడం ప్రధాన అంశంగా మారిందని పట్టణ మేజర్ పంచాయతీలో అటు కార్యదర్శి లేక ఇటు ప్రజా సమస్యల పై పరిష్కారం లేక అనేక సమస్యలతో తల్లడిల్లి పోతుంటే మరో సమస్య పట్టణం లో తయారవుతోంది. ఎక్కడపడితే అక్కడ మురికి, చెత్త, చెదారంతో వీధులు నిండిపోతున్నాయి.వీటివల్ల ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం బలంగా ఉంది. పురవీధులను శుభ్రం చేసేందుకు అధికారులు స్పందించి తక్షణ చర్యలను చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మేజర్ పంచాయతీ లో కార్యదర్శిని నియమించేందుకు జిల్లా ఉన్నత అధికారులు చొరవ తీసుకోవాలని స్థానిక ప్రజలను అనారోగ్యాలకు గురి కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి తగు చర్యలు చేపట్టి వేంపల్లి పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారాలు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు మరియు వార్డు మెంబర్ ముత్యాల అంజి జిల్లా ఉన్నత అధికారులను కోరుతున్నారు.

## ఫిజియోథెరపీతో నొప్పులకు ఉపసయనం

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**



జీవితంలో ఎటువంటి వయసుకు సంబంధం లేకుండా అన్ని రకాల నొప్పులు శరీరంలో వస్తూ ఉంటాయనీ, ఎక్కువ బీపీ, షుగర్ వున్న వాళ్లకు అదుపులో లేనప్పుడు పక్షవాతం, ముఖ పక్షవాతం, కాళ్ల చేతులు పూర్తిగా పడిపోవటం జరుగుతుందని ఫిజియోథెరపీ అసోసియేషన్ (ఏపిపిటిఏ), ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర కోశాధికారి, బీజేపీ నాయకులు డా. ఐ. శివా నాయక్ అన్నారు. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా కడప క్రిస్టియన్ లైన్ లోని జైదీప్ ఫిజియోథెరపీ క్లినిక్ లో మీడియాతో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాళికంగా తలనొప్పి, మెడ నొప్పి, భూజాల నొప్పులు, నడుము నొప్పి, సాయటిక, కాళ్ళు తిమ్మూర్లు, మోకాళ్ళ నొప్పులు, మడిమ నొప్పి, పాదాల నొప్పులు, అరికాళ్ళ మంటలు వంటి నొప్పులకు ఆయుర్వేదిక్ మందుల సహాయం లేకుండా ఫిజియోథెరపీ ద్వారా నయం అవుతాయని చెప్పారు.

## వైకాపా, టీడీపీలు ప్రజలకు శాపాలు

### ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా

**వేంపల్లె :సెప్టెంబర్ 07:(ప్రభాత వార్త)**



వైకాపా, టీడీపీ కూటమి పార్టీలు వేంపల్లె గ్రామ ప్రజలకు శాపంగా మారాయని ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు నెలలుగా పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బంది లకు జీతాలు చెల్లించలేదని, దీంతో వారు సమ్మె నిర్వహిస్తున్నారన్నారు. వీరికి జీతాలు చెల్లించకపోవడం పాలకులు, అధికారుల నిరక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి అనేక మార్లు ఆరోప ణలు చేశారని, అవినీతి జరిగిన సొమ్ము రికవరీ అయిందా? ఎందుకు ఆయా సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ప్రశ్నించారు. సిబ్బంది సమ్మె కారణంగా ఎక్కడ చూసినా చెత్త చెదారం, వీధుల్లో పారిశుధ్యం అధ్వా నంగా తయారైందని, ఈ విషయంపై ఎమ్మెల్సీ మౌనం ఎందుకు వహిస్తున్నారన్నారు. అలాగే గ్రామ ప్రజలు వివిధ రోగాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొత్త ఇఒ నియామకం లేక పంచాయతీ పరిధిలో అనేక సమస్యలు తలెత్తాయని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం వేంపల్లె గ్రామ పంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుధ్యం, వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు గౌస్, ఖదీర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను అనుసరించాలి



**లక్కిరెడ్డిపల్లె; సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**
జమియతే ఇత్తేహాదుల్ హింద్ లక్కిరెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో, మహ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రపై ఆదివారం పెద్ద ఎత్తునా ఒక పెద్ద జల్సా లక్కిరెడ్డిపల్లి లో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా , ఆల్ ఇండియా జమియతే ఉల్మా హింద్ జనరల్ సెక్రెటరి ముఫ్తి మాసూమ్ సాబ్ హాజరయ్యారు. మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై నిర్వహించిన పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఫ్తి మాసూమ్ సాబ్ చేతుల మీదగా మొదటి స్థానం లో వచ్చిన షేక్ కలిముల్లాహ్ కు మొదటి బహుమతి గా రూ.10 వేలు, రెండవ బహుమతి షేక్.మహ్మద్ గౌస్ కి రూ.5 వేలు, మూడవ బహుమతిగా షేక్ అలి ఇస్రా సుల్తానా కి రూ .3 వేలు తో పాటు సర్టిపికేట్ లు ను సిఐ వెంకట కొండా రెడ్డి, ఎస్ఐ రవీంద్ర బాబు చేతుల మీదుగా ఇవ్వడం జరిగిందన్నారు.

## మద్యం విక్రయాదారు అరెస్ట్

### 65 మద్యం బాటిళ్లు పట్టివేత

**సిద్దవటం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



మండలంలోని ఎస్. రాజంపేట క్రాస్ వద్ద ఆదివారం అక్రమంగా తరలిస్తున్న 65 మద్యం బాటిళ్లను పట్టుకుని మద్యం విక్రేత వెంకట సుబ్బయ్యను అరెస్ట్ చేసినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మద్యం అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారం రావడంతో వాహనాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ వాహనాల తనిఖీలో 65 మద్యం బాటిళ్లను విక్రయించేందుకు అక్రమంగా తరలిస్తుండడం తో కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడిన 65 మద్యం బాటిళ్లను సీజ్ చేసనట్లు ఎస్సై తెలిపారు.

## దొంగతనాలను నివారించాలి

### - సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్

**జమ్మలమడుగు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:**
జమ్మలమడుగు మండలం బొమ్మేపల్లె, చుట్టుపక్కల గ్రామ పంచాయతీలలో రైతుల కరెంటు వైర్లను తరుచూ దొంగతనాలు చేసే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కార్యదర్శి మనోహర్, టౌన్ కార్యదర్శి ఏసుదాసు, కమిటీ సభ్యులు వినయ్, విజయ్లు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. సామాన్య పేద రైతాంగం పంటలు పండించుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నారని తెలిపారు. అలాంటి సామాన్య రైతాంగం తెచ్చుకున్న కరెంటు వైర్లను నిత్యం దొంగతనాలు చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి దొంగతనాలకు పాల్పడిన వారిని కఠినంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నిరంతరం తరచుగా పదే పదే కరెంటు వైర్లు, మోటార్లు దొంగతనాలకు పాల్పడుతూ ఆదాయమే వనరుగా చేసుకోవడం దారుణమని తెలిపారు. అంతే కాకుండా దొంగలించి అమ్మేవారి పైన, కొన్న వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు.



## వైఎస్ఆర్సీపీ అన్నదాత పోరు పోస్టరు ఆవిష్కరణ



**జమ్మలమడుగు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:**
మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్రెడ్డి, ఎంపీ వై.ఎస్.అవినాష్రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్రెడ్డి పిలుపు మేరకు ఎరువులు బ్లాక్ మార్కెట్పై రైతన్నకు బాసటగా వైసీపీ అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో ఆదివారం కొంది మంది నాయకులు, కార్యకర్తల సమక్షంలో పోస్టరు ఆవిష్కరణ చేశారు. పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సంబటూరు ప్రసాద్రెడ్డి పాల్గొన్నారు.

## మంగంపేట ఏపీఎండిసికికు మహర్దశ....



**ఓబులవారిపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండిసి తీసుకున్న కీలకమైన నిర్ణయానికి మంగంపేటకు మహర్ధి ఏర్పడనుంది సిఎన్డి బి గ్రేడ్ కనిజాన్ని. ఏ గ్రేడ్ కనిజంగా మార్చేందుకు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును ఏపీఎండిసి సమస్త నిర్మించడం అన్నిటికీ రంగం సిద్ధం చేయడంతో అన్ని విధాల కార్మికులకు మరియు ఉద్యోగ భద్రత కలగడం జరుగుతుంద కార్మిక నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ ఏపీఎండిసి పోరాట యూనియన్ నాయకులు జనరల్ సెక్రటరీ రేకులకుంట వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న శుద్ధి కర్మాగార ప్లాంటును ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామం అని ఇది ఆంధ్రప్రదేశ్ ఏపీ ఎంబీసీ సమస్త తీసుకున్న నిర్ణయం కార్మికు వర్గానికి ఉద్యోగ భద్రతకు ఎంతో మంచిదన్నారు ఎక్కడ ఏ గ్రేడ్ ఖనిజం తయారు చేయడంలో అన్ని విధాల సంస్థ నిర్ణయం తీసుకోవడంతో మంగంపేటకు మహర్దశ వచ్చినట్లేనని పలువురు కార్మిక నాయకులు స్థానికులు అర్జున్ వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా అనుమానాస్పద మృతి

**చిట్వేలి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



చిట్వేలి మండల పరిధిలోని నేతివారిపల్లిఎస్టీ కాలనికి చెందిన మహిళ దాసరి. ప్రశాంతి (25) అనుమానాస్పదంగా మృతిచేందినట్లు ఆదివారం ఉదయం చిట్వేలి పోలుసులకు పిర్యాదు అదింది. వివరాలు ఇలా వున్నాయి. నెల్లూరు టౌన్ గాంధీ గిరిజన కాలనికి చెందిన ప్రశాంతికి అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నేతివారిపల్లి ఎస్టీ కాలానికి చెందిన రాజేష్ తో 9నెలలక్రితం వివాహం జరిగింది. తరువాత కొన్నాళ్ళ నుంచి కుటుంబంలో కలహాలు మైదలు కావడం, అత్తారింటి వేధింపులు ఎక్కువకావడంతో అనుమానాస్పదంగా మృతిచేందినట్లు మృతురాలు తండ్రి దాసరి. రమేష్ పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదుచేసుకోని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ బాబు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి.

**చిట్వేలి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కేకే వడ్డిపల్లికి చెందిన రాయని. శాంతమ్మ(34)ఆదివారం మధ్యాహ్నం 1గంట సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో అక్కడికక్కడే మృతి చెందింది. వివరాలు ఇలావున్నాయి. శాంతమ్మ మరి కొంతమందితో కలసి ట్రాక్టర్ లో ఎగువపల్లికి కూలి పనికి వెళ్ళింది.పని ముగించుకొని తిరిగి స్వగ్రామం వస్తూ కే. కందుల వారిపల్లి గ్రామం లోకి వచ్చేసరికి డ్రైవర్ అతివేగముగా ట్రాక్టర్ నడుపుతూ స్పీడ్ బ్రేకర్ రావడం తో అత్యవసరంగా బ్రేక్ వేయడంతో డ్రైవర్ ప్రక్కన కూర్చుండిన శాంతమ్మ ట్రాలికి, ఇంజన్ కు మధ్యలో పడడం, ఆమె పై ట్రాలి ఎక్కడంతో ఆమె అక్కడ కక్కడే మృతి చెందినట్లు కూలీలు తెలిపారు. సమాచారం తీసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృతురాలు మరిది రాయని. సుబ్బరాయుడు ఇచ్చిన పిర్యాధుమేరకు కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని రాజంపేటకు పంపినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి టిడిపి సభ్యత్వం ఉన్నదని, కూలి పనులు చేసుకునే తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## వృద్ధాప్యం రానివ్వని ఉల్లికాడలు



**వంటకు రుచిని అందించే ఉల్లికాడలు ఆరోగ్యాన్నీ పరిరక్షి స్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు సహా పలు పోషకాలు మెండుగా ఉండే వీటివల్ల కలిగే మరిన్ని ప్రయోజనా లను తెలుసుకుందాం.**

- రోజూ వంటల్లో ఈ కాడల ను ఉపయోగించడం మంచిది. వీటిలోని విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచి, సీజన్లలో వచ్చే అనారోగ్యాలను దరికి చేరనివ్వవు. అలాగే వీటిలోని యాంటీ ఈ బాక్టీరియల్,యాంటీ వైరల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు గురికాకుండా పరిరక్షిస్తాయి. దగ్గు, జ్వరం ఉన్నప్పుడు ఈ కాడలతో చేసే సూప్ ఉపశమనాన్ని అందిస్తుంది.
- మెనోపాజ్ తర్వాత కాల్షియం లోపించడంతో ఎముకలు బలహీనపడతాయి. ఈ సమస్యను అధిగమించాలంటే తరచూ ఉల్లికాడలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలోని కాల్షియం, కె విటమిన్ ఎముకలను బలంగా ఉంచుతాయి. అలాగే వీటిలోని సి విటమిన్ రక్తపోటు, కొలెస్ట్రాల్ను తగ్గించి హృద్రోగాలను దరి చేరనివ్వదు.
- ఉల్లికాడల్లోని పీచు జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్య ఉండదు. అధికబరువుకు దూరంగా ఉండొచ్చు. అలాగే వీటిలోని ఎ,సి,కె విటమిన్లు, కెరోటి నాయిడ్స్ కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతాయి.
- వీటిలోని బయోఫ్లావనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ ప్యాంక్రియాటిక్, పేగు కాన్సర్ వంటివి దరి చేరకుండా చేస్తాయి. అధిక ఈస్ట్రోజన్ను తొలగించే సామర్థ్యం ఉల్లికాడల్లో ఉంటుంది. ఇవి రొమ్ము కాన్సర్ను నిరోధిస్తాయి.
- ఈ కాడల్లోని యాంటీ ఆక్సిడెంట్స్, పొటాషియం చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలోని అమినోయాసిడ్స్ చర్మకణాల ఉత్పత్తికి దోహదపడతాయి. సాగే గుణాన్ని తేమని అందిస్తాయి. చర్మాన్ని పొడిబారకుండా ఉంచడంతో వృద్ధాప్య లక్షణాలు త్వరగా దరిచేరవు.
- వీటిలోని మెగ్నీషియం కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉల్లికాడల సూప్ తీసుకుంటే కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని పొందొచ్చు. అలాగే ఉల్లికాడల్లో పుష్కలంగా ఉండే సల్ఫర్ సమ్మేళనాలు మన శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతాయి. దీనివల్ల మధుమేహ సమస్యకు దూరంగా ఉండొచ్చు.

## చిటికెలో బిస్కెట్లు



**బిస్కెట్లలో బోలెడన్ని రకాలుంటాయి కదూ!** తమ తమ ఇష్టాలను బట్టి నచ్చేవి కొనుక్కుంటారు. అంతే తప్ప బిస్కెట్లు మన తయారు చేసుకోవడం కొంచెం తక్కువ. కానేఈ గోధుమపిండితో చేసే డైజెస్టివ్ బిస్కెట్లు చాలా సులువుగా ఇంట్లోనే చేసుకోవచ్చు. దీని కోసం స్వచ్ఛమైన గోధుమపిండి అరకిలో, పలు, పంచదార, రవ్వ, ఎండు కొబ్బరి ఒక్కోటీ కప్పు చొప్పున, సోంపు ఒకటిన్నర స్పూన్, నెయ్యి 3 టేబుల్ స్పూన్లు తీసుకోవాలి. ఒక పాత్రలో ఈ పదార్థాలు అన్నిటినీ వేసి బాగా కలపాలి. మెత్తటి ఈ పిండితో కొంచెం మందమైన రొట్టెలు చేయాలి. దాని ఈద గ్లాసు లేదా మూతతో నొక్కి గుండ్రటి ఆకృతులు వచ్చేలా కట్ చేయాలి. వాటి మీద ఫోర్క్తో గుచ్చి, రంధ్రాలు చేయాలి అన్నీ పూర్తయ్యాక. కాగుతున్న నూనెలో వేయించుకుంటే సరి. కరకరలాడే బిస్కెట్లు తయారైపోతాయి. ఇవెంతో రుచీ, ఆరోగ్యం కూడా. నిచ్చతే మీరూ చేసి చూడండి. పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టంగా తింటారు. ఇవి చాయ్లోకి మరింత బాగుంటాయి.

# మదనపల్లె మెడికల్ కాలేజ్ ను ప్రభుత్వమే నడపాలి



మదనపల్లెక్రైమ్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త.

మదనపల్లె మెడికల్ కాలేజ్‌ను ప్రభుత్వమే నిర్వహించాలని టేబుల్ సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం. మదనపల్లె ప్రెస్ క్లబ్లో మదనపల్లె అభివృద్ధి వేదిక, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ, సిఐటియు జిల్లా కోశాధికారి, హరినాథ్ శర్మ, కన్వీనర్ పి. శ్రీనివాస లు మాట్లాడుతూ మదనపల్లె మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. పిపిపి విధానం ద్వారా పేద, బడుగు బలహీన ప్రజానీకానికి వైద్యం అందని ద్రాక్షలా మారుతుందని, అంతే కాకుండా బలహీన వర్గ విద్యార్థులకు రిజర్వేషన్ల ద్వారా పొందే హక్కు కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో వారికి కేటాయించడం తో పేద ప్రజలకు వైద్యం ఖరీదుగా మారిందన్నారు. అదే పద్ధతిలోనే ఈరోజు మదనపల్లి మెడికల్ కళాశాల కూడా పిపిపి విధానం ద్వారా నిర్మిస్తామని చెప్పడమంటే పేదలకు వైద్యం, పేద విద్యార్థులకు వైద్య చదువు దూరం చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. రాష్ట్రంలో ప్రతి పార్లమెంట్ లో మెడికల్ కళాశాల ఉండాలన్న దృష్టితో గత ప్రభుత్వం కాలేజ్ లను తీసుకొస్తే, కూటమి ప్రభుత్వం మాత్రం ఆ మెడికల్ కళాశాలను పిపిపి విధానం ద్వారా ప్రైవేట్ వారికి అప్పజెప్పాలనుకోవడం దుర్మార్గమన్నారు. పులివెందుల తదితర కళాశాలలకు ఎంసిఐ అనుమతులు ఇస్తే కూటమి ప్రభుత్వం వాటిని తోసిపుచ్చడం, మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయాలనుకోవడం వెనుక వాణిజ్య లాభం, కమీషన్ల కోసం తప్ప ప్రజలపై బాధ్యత అనే భావన లేదని దుయ్యబట్టారు. ఒక్కో మెడికల్ కళాశాల నుంచి రూ. 500 కోట్ల నుంచి రూ. 1,000 కోట్ల వరకు కమీషన్లు తీసుకునే ప్రక్రియలో భాగంగానే కూటమి సర్కార్ ప్రైవేటీకరణకు ఒడిగడుతోందన్నారు. వేలాది మంది పేద విద్యార్థులకు వైద్యవిద్య సీట్లు దక్కనీయకుండా వారి ఆశల పై నీళ్ల చల్లుతోందన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులు ఎంత కష్టపడి చదువుతున్నా, పోటీని ఎదుర్కోవడంలో సీటు దక్కక, రష్యా, ఉక్రెయిన్, ఫిలిప్పైన్స్, రష్యా తదితర దేశాలకు వెళ్లాల్సి వస్తోందని వివరించారు. పిపిపి ప్రైవేటీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ 15న మహాధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఎం జిల్లా కన్వీనర్ పి. శ్రీనివాసులు, రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ రామకృష్ణారెడ్డి, యుటిఎఫ్ జిల్లా నాయకులు పురం వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ రెడ్డి సాహెబ్ బహుజన శ్రీచందు, రిటైర్డ్ ఎంఈఓ రెడ్డప్ప రిటైర్డ్ హెడ్మాస్టర్ ఉత్తన్న, ప్రముఖ న్యాయవాది సోమశేఖర్, పోస్టల్ డిపార్ట్మెంట్ రెడ్డప్ప, నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమృతేజ, జిల్లా అధ్యక్షుడు సంపత్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అఫ్రీద్, బన్నీ, సుల్తాన్, ప్రేమ్, మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ రామకృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ ఇతర ప్రజా సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై రాజీలేని పోరాటం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

వాల్మీకిపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

రైతు సమస్యలపై వైకాపా రాజీలేని పోరాటం చేస్తుందని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యకర్తలను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మట్లాడుతూ వైకాపా రైతుల పక్షాన నిలబడుతుందని, రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతుందన్నారు. అంతకు మునుపు వైకాపాన నాయకులతో కలిసి రైతుపోరుబాట గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలపై 9వ తేదిన జిల్లా కేంద్రమైన రాయచోటిలో రైతు పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి పీలేరు నియోజకవర్గం నుంచి వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి కేశవరెడ్డి, వైకాపా నాయకులు నీళ్ల భాస్కర్, శ్రీధర్‌రాయల్, ఆనంద్, రామకృష్ణారెడ్డి, మధనారెడ్డి, చలపతి, రఘు, సైపుల్లా, చికెన్ మస్తాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రిప్పర్ల డ్రైవర్ల నూతన యూనియన్

రామాపురం సెప్టెంబర్ 07, ప్రభాతవార్త



ట్రిప్పర్ల డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ఏపిసిసిటి యు అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ అన్నారు. ఆదివారం గువ్వల చెర్వులో టిప్పర్లు డ్రైవర్ల. సమావేశం. జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. టిప్పర్లు డ్రైవర్లకు తక్కువ జీతం ఇవ్వడం దారుణమని, యాజమాన్యం డ్రైవర్లకు జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. టిప్పర్ల డ్రైవర్లు చాలీచాలని జీతాలతో నాన్న అవస్థలు పడుతున్నానన్నారు. టిప్పర్ల డ్రైవర్లకు జీతాలు పెంచి పనికి తగ్గ బత్తాలు ఇచ్చి భద్రత కలిగించాలని కోరారు. అనంతరం టిప్పర్ల మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా ఎ వెంకటరమణ మండల కార్యదర్శిగా వి మనోహర్. అధ్యక్షులు గా. మావులూరి విశ్వనాద ఉపాధ్యక్షులుగా ఎం సెల్వ నిత్య పూజ. కోశాధికారిగా శశికుమార్ సహాయకార్యదర్శి గా జి రామక్రిష్ణ. కమిటీ సభ్యులుగా ఓబులేసు. చంద్రశేఖర్ రామక్రిష్ణ మహేష్ మహేంద్రలను. మొత్తం 15 మందితో నూతన మండల కమిటీనీ. ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## నర్తనశాల పుస్తకావిష్కరణ



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:

ప్రొద్దుటూరుకి చెందిన రాజన్న కవి అల్లుడు డాక్టర్ ఎం ప్రభాకర్ రచించిన 18వ పుస్తకం "నర్తనశాల"ను గుంటూరు పట్టణంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ బి.వి. రామారావు, ఐజి కె.వి.మోహన రావు, ఐపీఎస్ డాక్టర్ కె.వి. శ్రీనివాసరావు, రిటైర్డ్ ట్రెజరీస్ డైరెక్టర్ కె. సురేంద్రబాబు, డాక్టర్ భూసురుపల్లి వెంకటేశ్వర్లు, అన్నవరపు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ప్రభాకర్, రచయితను పలువురు సన్మానించారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శివుడి నృత్యంలో భాగమైన లాస్యం, తాండవం మొదలుకొని రంభ, ఊర్వసి, మేనకల నృత్యం గురించి, పలువురు ఆలయ నర్తకీమణుల గురించి, దేవదాసీల గురించి సమగ్రంగా వివరించారు.

## టిప్పర్ ఢీకొని 10 పొట్టేళ్లు మృతి

తంబళ్లపల్లె సెప్టెంబర్ 7 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లి వద్ద ఓ టిప్పర్ ఢీకొని 10 పొట్టేలు మృతి చెందాయి. స్థానిక టిడిపి నాయకుడు సుధాకర్ ఆదివారం మేపడానికి తన బీడు భూములోకి పొట్టేళ్లను వదిలాడు. అదే సమయంలో రోడ్డుపైకి వచ్చిన పొట్టేళ్లను ఓ టిప్పర్ ఢీకొట్టడంతో పది పొట్టేళ్లు అక్కడికక్కడే మృతి చెందాయి. విషయం తెలుసుకున్న తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, బేరి శ్రీనివాసులు, పురుషోత్తం, రామచంద్రారెడ్డి, టిడిపి నాయకులు బాధిత సుధాకర్‌ను పరామర్శించారు. సుధాకర్ను జయచంద్ర రెడ్డిఫోన్లో ఓదార్చి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పొట్టేళ్ల మృతిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.

## పిఆర్సి కమిషనర్‌ను నియమించాలి

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:

2023 జూలై నుంచి అమలు కావాల్సిన 12వ పిఆర్‌సి కమిటీని ఇంత వరకు నియమించకపోవడం వల్ల ఉద్యోగులంతా రెండు సంవత్సరాల పిఆర్సి కాలాన్ని నష్టపోయారని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి 12వ పిఆర్‌సి కమిషన్ను నియమించి, 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (APUS) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం కడపలోని స్థానిక యూనియన్ కార్యాలయ ఆవరణలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలను కొంతమేర చెల్లించినప్పటికీ ఇంకను చెల్లించని బకాయిలను చెల్లించే ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ కాంప్లెక్స్ స్థానాల్లో పనిచేస్తున్న గణిత మరియు ఆంగ్ల ఉపాధ్యాయులకు శాశ్వత స్థానాలు కేటాయించే ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి మాట్లాడుతూ గత జూన్లో బదిలీలు పొంది రిలీవర్ లేని కారణంగా అదే స్థానాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల స్థానాలను డిఎస్సీ నియామకల ద్వారా పూరించి వారిని వారు కోరుకున్న స్థానాలకు పంపే ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, మీడియా ప్రముఖ బాలకృష్ణుడు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కరుణాకర్‌రెడ్డి

మదనపల్లె, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :



రాష్ట్ర మంత్రి వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను బిజెపి నాయకులు తిరుమల పాలడెయిరీ కరుణాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి అంగళ్ళులో జరిగిన కార్యక్రమానికి విచ్చేశారు. అనంతరం ఆయన మంత్రితో కలసి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. పార్టీ పటిష్టత గురించి మంత్రి కరుణాకర్‌రెడ్డితో చర్చించారు. అంగళ్ళులోజరిగిన పార్టీ కార్యక్రమాలకు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. యువత పార్టీ పటిష్టతకు కృషి చేయాలని మంత్రి కోరారు. సమస్యల గురించి ప్రస్తావించారు.

## రైతులంటే ప్రభుత్వానికి చిన్న చూపు



మైదుకూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్రంలో రైతుల పరిస్థితి బాగోలేదని యూరియా బ్లాక్ మార్కెట్లో తరలించడం వల్ల రైతులకు సరైన సమయంలో యూరియా అందడం లేదని రైతులంటే ప్రభుత్వానికి చిన్న చూపన్నారు. మైదుకూరు పట్టణ కడప రోడ్డు వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు కెసి కెనాల్ బోర్ల కింద వరి నాట్లు మొదలు కావడంతో యూరియా చాలా అవసరమన్నారు. ప్రభుత్వం దీనిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. జగన్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితా రాలేదన్నారు. ఖరీఫ్, రబీకి సంబంధించి ముందు జాగ్రత్తగా చర్యలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. దీనిపై రాష్ట్ర వైఎస్సార్సీపీ పార్టీ పిలుపుమేరకు 9న ప్రొద్దుటూరు రోడ్డు మూలబాట దగ్గర 9 గంటలకు రైతులతో సమావేశం అనంతరం కడప రోడ్డు ఏడి కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి రైతు సమస్యలపై వ్యవసాయ అధికారులకు తెలియజేస్తామని అప్పటికైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరుతూ ఈ కార్యక్రమానికి రైతులంతా ఏకమై పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పట్టవా ?

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పట్టవా అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తి అవుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించకపోవడం తగదన్నారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించడంలో పాలకులు మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ అధికారంలోకి రాక మునుపు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీన పరచడమే ధ్యేయంగా పనిచేస్తున్నదన్నారు. ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ట్రెజరర్ బి.రాజశేఖర్ రాహుల్, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు కె.చెన్నయ్య, సి.వి.రమణ, చెరుకూరి శ్రీనివాసులు, ఎస్.ఎజాస్ అహ్మద్, టి.శివప్రసాద్, లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్ పాల్గొన్నారు.

## ఈద్గా మైదానంలో 150 మొక్కలు నాటిన ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీ ఈద్గా మైదానంలో ఆదివారం అంజుమన్ అహలె ఇస్లాం కమిటీ అధ్యక్షులు వీఎస్ ముక్తియార్, సభ్యులు కలిసిఎమ్మెల్యే వదరరాజులరెడ్డి చేతుల మీదుగా 150 మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి మాట్లాడుతూ మొక్కలను పెంచడం చాలా మంచి కార్యక్రమని చెట్లు కూడా పది అడుగుల పెద్ద చెట్లు నాటడం చాలా మంచిదని చెట్లు నాటడమే కాకుండా చెట్లను పరిరక్షించి బ్రతికించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ అధ్యక్షులు వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ చెట్లను జాగ్రత్తగా పెంచి పోషించే బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ఇస్లాం కమిటీ ప్రధాన కార్యదర్శి ఇలియాస్, ఉపాధ్యక్షులు మెహమూద్, మాజీ అధ్యక్షులు భాష, అంజుమన్ సభ్యులు ఖలీల్, నజీర్, మున్నా, ఖాదర్ భాష, షబ్బీర్, ఖాదర్ వలీ, స్వచ్ఛంద సంస్థలు, స్వర్ణకారులు, మార్కెట్ కమిటీ, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధమవార్షికోత్సవ సంబరాలు

పీలేరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరి లో తొలిసారిగా విశ్వబ్రాహ్మణుల సంఘం ప్రారంభించి సంవత్సరం పూర్తికావడం తో హేమాచారి కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వార్షికోత్సవం నిర్వహించారు. ఆదివారం అధ్యక్షుడు హేమాచారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అందరు సహకరించాలని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అలాగే సెప్టెంబర్ 17తేదీన సద్గురు శ్రీ వీర బ్రహ్మ విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశం లో ఉపాధ్యక్షుడు మహేష్ఆచారి, ప్రధానకార్యదర్శి జయకుమార్ సంఘం సభ్యులు... రత్నమాచారి, రుద్రాచారి, సిద్దప్ప ఆచారి రమేష్ ఆచారి, బ్రహ్మాచారి రమణచారి, నాగరాజాచారి మోహనచారి తదితరులు పాల్గొన్నారు.



## కారు ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

మదనపల్లెక్రైమ్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త.

రోడ్డు పక్కన నిలబడి ఉన వృద్ధున్ని కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం మదనపల్లె లో జరిగింది. ఒకటో పట్టణ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అమ్మచెరువు మిట్ట ఏసి గోడౌన్ సమీపంలో నివాసముంటున్న లియాకత్ అలీ (63), సొంత పనిపై పట్టణంలోని నీరుగట్టువారిపల్లె రింగ్ రోడ్డు వద్దకు వెళ్లాడు. అక్కడ రోడ్డు పక్కన నిలబడి ఉండగా, అటుగా వెళ్తున్న ఓ కారు వేగంగా వచ్చి వృద్ధున్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని స్థానికులు వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షి ంచిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్సలు అం దించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంట్లోకి దూసుకెళ్లిన కారు

మదనపల్లె, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

మండలంలోని ముంబై-చెన్నై రహదారిలో ఆదివారం కంటేవారిపల్లె వద్ద ఇంటిలోకి కారు దూసుకెళ్ళింది. యువకులు హార్సిలీహిల్స్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా అదుపుతప్పి మనోహర్ ఇంటిలోకి దూసుకెళ్ళింది. దీంతో ఇంటిలోని వస్తువులు దెబ్బతినడంతో సుమారు రెండులక్షల మేరకు ఆస్థినష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు.

## వైద్య కళాశాలను ప్రైవేటు పరం చేయడం అన్యాయం

కడప కార్పొరేషన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించడం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా పెను మార్పులు చేసి 17 ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారని వైసీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు డా.నాగార్జున రెడ్డి కొనియాడారు. రూ. 8500 కోట్ల వ్యయంతో ప్రణాళిక సిద్ధం చేశారని చెప్పారు. 5 మెడికల్ కాలేజీలను ప్రారంభించారని గుర్తు చేశారు. ఐదు ప్రారంభించాల్సి ఉందని, మిగిలిన కాలేజీలలో ఇన్ ఫ్రా స్ట్రక్చర్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆదివారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో డా. నాగార్జున మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చాక దురుద్దేశంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయడానికి క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. పేదలు, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న 11 మెడికల్ కాలేజీలకు అదనంగా 17 మెడికల్ కాలేజ్ లను జోడించి మాజీ సీఎం జగన్ ప్రణాళికలు సిద్ధం చేస్తే.. దురుద్దేశంతో బాబు ప్రభుత్వం ప్రైవేట్ విషయం చేయడానికి పూనుకుందని విమర్శించారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైయస్సార్ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ 3600 జబ్బులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చారని గుర్తు చేశారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను, ప్రజాధనాన్ని పాలకులు పంచుకోవటమే పి4 ఉద్దేశమని ఆరోపించారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి దత్త, యువజన విభాగం నగర అధ్యక్షుడు గుంటి నాగేంద్ర, అర్జున్, శివారెడ్డి పాల్గొన్నారు.

## రెండు లక్షల పలికిన వినాయక లడ్డు వేలం



వేలంపాటలో లడ్డూను దక్కించుకున్న సౌజన్య కుమార్ రెడ్డి

వాల్మీకిపురం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

మండలంలోని అయ్యావారిపల్లెలో ఇటీవల వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. నవరాత్రుల పూజలను గ్రామస్థులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అనంతరం ఆదివారం ఉదయం లడ్డు వేలం పాటను నిర్వహించారు. చిన్న గ్రామమైన అయ్యావారిపల్లెలో దాదాపు 20 నుంచి 30 మంది యువకులు లడ్డును కైవసం చేసుకోవాలని పోటా పోటిగా వేలం పాటలు నిర్వహించారు. చివరకు గ్రామంలోని రైతు కుటుంబానికి చెందిన వీరం రెడ్డి గారి సౌజన్యకుమార్ రెడ్డి తీవ్ర పోటీని ఎదుర్కొని గణేష్ లడ్డును రూ.2 లక్షలకు కైవసం చేసుకున్నాడు. అనంతరం తన తల్లి ప్రమీళమ్మ చేతుల మీదుగా లడ్డును అందుకున్నారు. సౌజన్యకుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులను గ్రామస్థులు ఎంతో గణంగా సత్కరించారు. అనంతరం గ్రామస్థులంతా కలికికట్టుగా ఆదివారం సాయంత్రం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచి సావిత్రి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 07, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. ఆదివారం ఉభయ దాతలైనా రాయచోటి వాస్తవ్యులు రహమ్మద్, దర్బార్ భాష, భక్తుల మధ్య, రథోత్సవంను నిర్వహించాము, దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకే మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ పూజారి,సిబ్బంది చిన్న సుబ్బారాయుడు, అనిల్ కుమార్ రెడ్డి,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

## చంద్రగ్రహణం కారణంగా ఆలయాలు మూత

తంబళ్లపల్లె సెప్టెంబర్ 7 ప్రభాతవార్త ః

మండలంలో ఆదివారం చంద్రగ్రహణం కారణంగా ఆలయాలు మూతపడ్డాయి. మధ్యాహ్నం మల్లయ్య కొండ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం, కోసువారి పల్లి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయం, కుక్క రాజు పల్లి శ్రీ లక్ష్మీ ృ నరసింహ స్వామి ఆలయం, తంబళ్లపల్లె సోమేశ్వరాలయం, రామాల యం, సాయిబాబా ఆలయం తోపాటు పలు ఆలయాలు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి ఆలయాలకు తాళాలు వేశారు. సోమవారం ఉదయం సం ప్రోక్షణ నిర్వహించి అనంతరం ఆలయాలు తెరవబడతాయని ఆలయ నిర్వాహ కులు, పూజారులు విలేకరులకు తెలిపారు.

## కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు డిపాజిట్లు రూ.91.46కోట్లు

### రుణాలు రూ.64.88కోట్లు - ఛైర్మెన్ విద్యాసాగర్



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మెన్ విద్యాసాగర్

మదనపల్లె, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

పట్టణంలోని కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు డిపాజిట్లు ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.91.46కోట్లు డిపాజిట్లు కాగా వీటిలో సభ్యులకు మంజూరు చేసిన రుణాలు రూ.64.88కోట్లు అని ఛైర్మెన్ నాదెళ్ళ విద్యాసాగర్ తెలిపారు. ఆదివారం టౌన్‌బ్యాంకు 101వ వార్షికోత్సవ మహాజనసభ ఛైర్మెన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో 2024-2025 సంవత్సర వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో సభ్యుల వాటాధనం రూ.2.31కోట్లు కాగా బ్యాంకు వ్యాపార ధనం రూ.112.84కోట్లుగా ఉన్నాయన్నారు. సభ్యులకు 10శాతం డివిడెంట్ చెల్లిస్తున్నట్లు చెప్పారు. రిజర్వు బ్యాంకు వారు ఇటీవల బ్యాంకుకు మొబైల్‌బ్యాంకింగ్, యుపిఐ చెల్లింపుపైన గూగుల్ పే, ఫోన్‌పే, పేటిఎంల సదుపాయాలను కల్పించుటకు అనుమతించారని తెలిపారు. త్వరలోనే ఖాతాదారులకు ఈ సదుపాయాలు బ్యాంకు అందిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకుయొక్క వ్యాపార పరిధిని ప్రస్తుతం ఉన్న పరిధి నుంచి సమీప జిల్లాలైన చిత్తూరు, తిరుపతి, వైఎస్ఆర్‌కడప, శ్రీ సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో విస్తరింప చేయనున్నట్లు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. త్వరలోనే అనుమతి లభించనున్నట్లు తెలిపారు. బ్యాంకు యొక్క శతవార్షిక సంబరాలు అక్టోబర్ నెలలో ఘనణీయంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు అందరిని ఆహ్వానించనున్నట్లు తెలిపారు. త్వరలోనే బ్యాంకు యొక్క బ్రాంచ్‌లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వైస్‌ఛైర్మెన్ భాస్కర్‌కుమార్, సిఈఓ పివి.ప్రసాద్, డైరెక్టర్లు రవీంద్రనాథ్, ముక్తియార్‌ఖాన్, సోమశేఖర్, వెంకటప్రసాద్, ఆకుల క్రిష్ణమూర్తి, జోలిపాలెం దేవేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు ఓ వరం : ఎమ్మెల్యే



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

సిఎం సహాయనిధి పేదలకు ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలో మొలకలదిన్నెక్రాస్, దిగువ కమ్మపల్లె, నిమ్మనపల్లె సర్కిల్, ఒడ్డిపల్లి, బసినికొండ, ఎన్‌విఆర్ లేవుట్, కొత్త ఇండ్లు, మోతీ నగర్, కోటవీధి, సైదాపేట, కురవంక తదితర ప్రాంతాల్లో 22మంది బాధితులకు సిఎం సహాయనిధి కింద ఎమ్మెల్యే రూ.15లక్షల చెక్కులను వారి ఇంటికి వెళ్ళి ఆయన చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలు అనారోగ్యాలకు గురైనపుడు వారికి వైద్యచికిత్సలు అందించడానికి ఆరోగ్యశ్రీతో పాటు సిఎం సహాయనిధి కింద చెక్కులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించేందుకు ముఖ్యమంత్రి సిద్దంగా ఉన్నారన్నారు. సూపర్‌సిక్స్ పథకాలతో నిరుపేదల్లో వెలుగు నింపడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నవీన్‌చౌదరి, షంషీర్, రఘుపతినాయుడు, జేసిబి వేణు, మధు, పులిమహాలక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీలో ప్రభుత్వం విఫలం

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

రైతులకు ఎరువులు పంపిణీ చేయడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. ఆదివారం వైకాపా కార్యాలయంలో ఎరువుల బ్లాక్‌మార్కెట్‌పైన 9న జిల్లా కేంద్రమైన రాయచోటిలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి సంబంధించి ఫోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలడం వల్లే ఎరువులకు డిమాండ్ ఏర్పడిందన్నారు. రైతుల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు తెలిపి రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. రైతులకు అందాల్సిన పథకానికి సంబంధించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వ హాయాంలో రైతులకు రైతు భరోసాతో పాటు ఖరీఫ్, రబీ సాగుకు సకాలంలో ఎరువులు పంపిణీ, ఇన్‌ఫుట్ సబ్సిడి నిధులు మంజూరు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14నెలలు అవుతున్నా హామీలపై ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజేంద్రనాయుడు, వివిఎస్. రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఈశ్వర్‌నాయక్, శారదారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రపతికి పోస్టుకార్డుల పంపిణికి శ్రీకారం

### కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్

మదనపల్లె, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :



పోస్టుకార్డులు బాక్సులో వేస్తున్న దృశ్యం

అన్నమయ్య జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు సిపాయి సంపత్ ఆధ్వర్యంలో సేకరించిన ఫోస్టుకార్డులను రాష్ట్రపతికి పంపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రెడ్డి సాహెబ్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐసిసి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఫోస్టుకార్డులు సేకరించి రాష్ట్రపతికి పంపించే కార్యక్రమంలో భాగంగా మదనపల్లె ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో సేకరించిన ఫోస్టుకార్డులను రాహుల్‌గాంధీ ఓటు అధికారి యాత్రకుగాని, అవుట్‌చోర్-ఘద్దీచోడ్ కార్యక్రమానికి గానూ ఈసితో కలసి కేంద్ర ప్రభుత్వం ఓట్లు దొంగతనానికి పాల్పడిందని దేశం యావత్తు ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ఈసి ప్రెస్‌మీట్ పెట్టి కేవలం బిజెపికి తొత్తుగా మాట్లాడారే తప్ప వారి చిత్తశుద్దిని ఎక్కడా నిరూపించలేకపోయిందన్నారు. ప్రజలందరిని మేలుకొల్పేందుకే కాంగ్రెస్ పార్టీ వివిధ కార్యక్రమాలు జరుపుతోందన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు సంపత్, రాష్ట్ర కార్యదర్శి తేజ, మదనపల్లె కాంగ్రెస్‌పార్టీ టౌన్ మాజీ కార్యదర్శి మహమ్మద్‌అలీ, విద్యార్థిసంఘాలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి జూనియర్
# అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం



**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :**
భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నిబీసెంట్ మున్సిపల్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో అండర్ 18,20 స్త్రీ పురుషులకు జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ లో పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లా నలుమూలల నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరికి 100 మీ, 200 మీ, 400 మీ, 800 మీ, లాంగ్ జంప్, జావెలిన్ త్రో,షాట్ పుట్ మరియు హై జంప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలిచిన వారికి ప్రశంసాపత్రాలు అందించారు. ఇందులో విజయం సాధించిన వారికి 20 మంది రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 26,27,28వ తేదీలలో ఏలూరులో జరగబోయే ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో జిల్లా తరఫున ఆడనున్నారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు శివారెడ్డి, రాఘవ, నాగేశ్వరరావు, ఖాదర్ రెడ్డి, దిలీప్, హసీనా, లక్ష్మి ్మ, అద్భుత కుమా ర్, గిరి, సీనియర్ క్రీడాకారులు రబ్బాని, రఫీ సహకరించారని, వారందరికీ ని ర్వాహకులు వై అహమర్ భాష ,కార్యదర్శి భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ మరి యు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ధన్యవాదాలు తెలిపారు.

# లోక రక్షకం జగదభి:రాముని పౌర్ణమి కళ్యాణం





**ఒంటిమిట్ట సెప్టెంబర్ 07( ప్రభాతవార్త)**
రెండవ అయోధ్యగా కీర్తి గడించిన ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా టిటిడి పరిరక్షణలో ఆలయ అర్చకులు శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామాలయాన్ని,కళ్యాణ వేదికను నిర్వాహకులు పచ్చటి మామిడి తోరణాలతో ,అరటి పిలకలతో, పలు రకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం అర్చకులు శ్రీ సీతారామ ఉత్స వమూర్తులను నూతన వస్త్రాలతో నూతన వధూవరులుగా అలంకరించి కళ్యాణ వేదికపై ఆసీనులను గావించారు. ఆలయ స్వస్తి పుణ్య వాచనము, విశ్వక్సేనుని ఆరాధన, శ్రీరామునికి నూతన యజ్ఞోపవీత ధారణ, కంకణ ధారణ, మధుపర్కము, లోక కళ్యాణర్థం మహాసంకల్పము, స్వామి అమ్మవార్ల వంశవృక్ష ప్రకరణము, జిలకర బెల్లం లగ్నఘట్టం, మహా కలశపూజ, మాంగళ్య పూజ తదితర క్రతువులన్నీ భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో పాంచరాత్ర ఆగమమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం జరిగింది. కళ్యాణ ఘడియల సమీపిస్తుండ దంతో సీతారామస్వామి పౌర్ణమి కళ్యాణాన్ని కనులారా తినిపించేందుకు ఆశతో ఆలయానికి వచ్చిన భక్తుల సమూహ సమక్షంలో నేత్రపర్వంగా అర్చకులు కోదండ రామస్వామి పరమ పావనమైన కరముల స్పర్శతో లోకమాత సీతాదేవి మెడలో అత్యంత భక్తి ప్రభక్తులతో మాంగళ్యధారణ గావించారు. స్వామివారి పౌర్ణమి కళ్యాణాన్ని తిలకించేందుకు సెలవు దినం కావడం చేత పలు ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారికి అర్చకులు నిర్వహించే కళ్యాణ క్రతువులను తనివి తీర వీక్షి ంచి తన్మయత్వంతో పరవశిం చిపోయారు. ఈ సందర్భంగా ఆలయమంతా రా మనామ కీర్తనలతో మార్మోగింది. కళ్యాణాన్ని తిల కించేందుకు వచ్చిన భక్తులకు టీటీడీ పరిపాలకులు అన్న ప్రసాదాలు తయారుచేసి వడ్డించడం జరి గింది.

**చంద్రగ్రహణం కారణంగా మూసివేత:**
ఆదివారం రాత్రి కేతు గ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా శ్రీ కోదండ రామాలయాన్ని తాత్కాలికంగా ఆదివారం మధ్యాహ్నం నుండి మరుసటి రోజు తెల్లవారుజామున వరకు మూసివేస్తున్నట్లు టీటీడీ వర్గాలు తెలిపాయి. చంద్రగ్రహణం మోక్షకాలం అనంతరం సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి సంప్రోక్షణ కార్యక్రమాలు స్వామివార్లకు అభిషేక కార్యక్రమాలు ఆలయ పుణ్యావాచనం అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ విషయాన్ని భక్తులందరూ గమనించి సహకరించాలని స్పష్టం చేశారు. అనంతరం పూజా కార్యక్రమాలు యధావిధిగా, నివేదనలు, మంగళ హారతులు అర్చకులు నిర్వహిస్తారని ఆలయ ప్రవేశం ఉంటుందని తెలిపారు

## ఎయిడెడ్ స్కూల్స్ ఉపాధ్యాయులు
# గ్రాట్యుటికి అర్హులు కారు

(గ్రాట్యుటి చెల్లింపు చట్టం-1972 ప్రకారం అర్హులు కారు-సుప్రీం కోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, సెప్టెంబరు 07 ప్రభాతవార్త :**
ఎయిడెడ్ స్కూల్స్ లో పనిచేసే ఉపాధ్యాయులు గ్రాట్యుటి చెల్లింపు చట్టం-1972 ప్రకారం గ్రాట్యుటి పొందుటకు అర్హులు కారని, వారి పదవీ విరమణ ప్రయోజనాలు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-309 క్రింద రూపొందించబడిన నియమాల ద్వారా నిర్వహింపబడతాయని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. వివరాలలోకి వెళితే... మహారాష్ట్రకు చెందిన ఎయిడెడ్ స్కూల్ టీచరు సర్వీసులో ఉండగా మరణించిన కేసులో జస్టిస్ సుధాంసు ధులియా, కె.వినోద్ చంద్రన్ ధర్మాసనం ఈ తీర్పునిస్తూ ఆమె మరణం తరువాత ఆమె నామినీకి చెల్లించాల్సిన ఆమె పదవీవిరమణ ప్రయోజనాలు గ్రాట్యుటి చట్టం ద్వారా కాకుండా మహారాష్ట్ర సివిల్ సర్వీసెస్ (పెన్షన్) నియమాలు-1982 (ఆర్టికల్-309 క్రింద రూపొందించబడిన నియమాలు) ద్వారా నిర్వహింపబడుతాయని ధర్మాసనం వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వీస్ నిబంధనల ప్రకారం నిర్వహింపబడే ఎయిడెడ్ పాఠశాలల టీచర్స్ కూడా 1982 నిబంధనల పరిధిలోకి వస్తారని ధర్మాసనం పేర్కొంది. ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు ఖచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగులు కాకపోవచ్చని, కానీ వారి స్థానాలన్నీ ఆచరణాత్మక ప్రయోజనాల కోసం పోల్చదగినవని తెలుపుతూ సుప్రీం కోర్టు ఈ తీర్పును వెలువరించింది. (విక్రమ్ బాల చంద్ర గోంద్గే ఎదిరి హెడ్ మిస్ట్రెస్ గర్ల్స్ హై స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్, అంజి (మోథి) అండ్ అదర్స్ నెం.19436/2024).

# చీనీ రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



చినితోటను పరిశీలిస్తున్న తులసిరెడ్డి

**వేంపల్లి: సెప్టెంబర్ 07 (ప్రభాత వార్త):**
చీని రైతులు గిట్టుబాటు ధర లేక, కొనేవారు లేక లబోదిబో మంటున్నారని ,ప్రభుత్వమే చీనీ రైతులను ఆదుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులు వేంపల్లి మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలోని చీనీ తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదు ,రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఈడ్చని సేద్యం బాగుపడవు, వ్యవసాయము పండుగ కావాలి అన్నారు.కానీ దురదృష్టవశాత్తు చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో రైతు ఏడుస్తున్నాడు ,వ్యవసాయము దండుగ అనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుకు పంట పండించడం ఒక ఎత్తు అయితే దాన్ని అమ్ముకోవడం మరొక ఎత్తు అయిందని అన్నారు. చంద్రబాబు పాలనలో చీనీ, మామిడి , ఉల్లి ,పొగాకు ,మిరప,టమోటా ఇలా ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని, అసలు పంట కొనేటందుకే ఎవరూ ముందుకు రావడంలేదని వాపోయారు. పులివెందుల నియోజకవర్గంలో ప్రధాన పంట చీనీ పంట. ప్రస్తుతం చీని పళ్ళు కొనేటందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు .ఒకవేళ వచ్చినా టన్నుకు రూ5000 10000 చొప్పున కొంటున్నారు. ఈ ధర రైతుకు గిట్టుబాటు కావడం లేదు. టన్ను చీనీ కాయలను కనీసం 40 వేల రూపాయల నుంచి 50 వేల రూపాయలకు కొంటే గాని రైతుకు గిట్టుబాటు కాదు . కూలి కూడా రాదనే ఉద్దేశంతో చీనీ కాయలను అలాగే చెట్టుకు వదిలేస్తున్నారు. అవి మాగి మాగి కింద పడిపోతున్నాయి. కొందరు రైతులు కన్న బిడ్డల్లా సాక్కున్న చీని చెట్లను నిలువునా నరికేస్తున్నారు. ప్రభుత్వమే రైతుల వద్ద నుండి టన్నుకు 50 వేల రూపాయల చొప్పున చీనీ కాయలను కొనాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. పులివెందుల నియోజకవర్గంలో శీతల గిడ్డంగిని ,ఫుడ్ ప్రాసెసింగ్ కర్మాగారాన్ని నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ , చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, బద్రి, ఉత్తన్న , వేమయ్య,, రమణ ,ఫయాజ్, అడిక్,చీనీ రైతులు బోసి గారి సంజీవరెడ్డి , బి లక్ష్మి ్మరెడ్డి , ఈశ్వర్ రెడ్డి , పవన్ కుమార్ , గంగా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా





**కడప క్రైం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:**
జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువై, నేరాలను నియంత్రించేందుకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

**పోలీసుల తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు..**
వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. నిషేధిత వస్తువులు, గంజాయి, ఇతర వస్తువులు అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టారు.

**సైబర్ నేరాలపై అవగాహన**
ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు, తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు.

**రోడ్డు భద్రతా నియమాలు:**
వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేశారు.

**నియమ ఉల్లంఘనలపై కఠిన చర్యలు:**
సెల్‌ఫోను డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకరమైన చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా పోలీసులు ప్రజల మధ్య ఉంటూ భద్రతకు భరోసా కల్పిస్తున్నారు. భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు.

# వినాయక లడ్డును ఎమ్మెల్యేకు అందించిన శీను



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేసుకున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్యంగా మెరుగుపడి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించిన అభిమాని టిడిపి నాయకులు కాచన శ్రీనివాస్ రెడ్డి స్థానిక శ్రీరామ అపార్ట్మెంట్స్ వద్ద ఉన్న వినాయకుడి లడ్డును వేలంపాటలో దక్కిం చుకుని ఎమ్మెల్యే వరదరాజులురెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కాచన శ్రీని వాస్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎక్కువకాలం ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు మరింత సేవ చేయాలని వేలంపాటలో దక్కించుకున్న లడ్డు ప్రసాదాన్ని వరదకు అందిస్తే భగవంతుని ఆశీసులతో ఆయన ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య తలారి రమేష్ ఎస్సీ కెనాల్ ప్రాజె క్ట కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురువి రెడ్డి సన్నాల కొండారెడ్డి జనసేన నాయకుల సుంకర మురళి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరాటే బెల్ట్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



బెల్ట్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

**పీలేరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**
స్థానిక రాజీవ్ నగర్ లో కాలనీలో జేకేడీ కరాటే ఇన్స్టిట్యూట్లో ఆదివారం నిర్వహించిన కరాటే బెల్ట్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కరాటే మాస్టర్ దామోదర్ తెలిపారు. 5 మంది ఎల్లో బెల్ట్, 11 మంది ఆరెంజ్ బెల్, ముగ్గురు బ్రౌన్ బెల్ట్ సాధించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసినట్లు తెలిపారు. పర్యవేక్షకులుగా దస్తగిరి మాస్టర్ పాల్గొన్నారు.

# రామాంజనేయులుకు రాష్ట్రస్థాయి సేవారత్న అవార్డు



**లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**
ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సెలెక్షన్ చేసి లో వివిధ సేవలను గుర్తించి అన్ని రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు ప్రజా సంకల్ప వేదిక ద్వారా సేవను గుర్తించి ఉమ్మడి జిల్లాలో శ్రీహరి డిగ్రీ కాలేజ్ బాలాజీ నగర్ ఐటీ దగ్గర ఆదివారం రాష్ట్రస్థాయి సేవరత్న అవార్డు పుష్కరాలు 2025 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది శ్రీ మధిరె రంగా సాయి రెడ్డి ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ జాతీయ అధ్యక్షులు చేతుల మీదుగా సేవరత్న అవార్డు, అందుకొని చాలువతో సత్కరించి, సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది మద్దిరేవుల రామాంజనేయులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు , స్నేహితులు, ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు ,వివిధ జిల్లా అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై ఎంపీడీవో బదిలీ



**దువ్వూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:**
స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవోగా పని చేస్తున్న రామకృష్ణయ్యను పదోన్నతిపై బదిలీ చేశారు. సత్యసాయి జిల్లా పెనుగొండ డిఎల్ పిఒ గా బదిలీ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 153 మంది ఎంపీడీవోలకు పదోన్నతులు కల్పించింది. అందులో భాగంగా దువ్వూరు ఎంపీడీవో పదోన్నతిపై పెనుగొండకు వెళుతున్నారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవోగా రిలీవ్ అవుతున్నట్లు రామకృష్ణయ్య తెలిపారు. ఈయన స్థానంలో మైదుకూరులో ఉపాధి హామీ ఏపిడిగా పనిచేస్తున్న సుబ్బారెడ్డిని నియమించినట్లు తెలుస్తోంది.

# కడప శిల్పారామంలో ఆటపాట..



**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**
ఆదివారం కడప శిల్పారావంలో సాంస్కృతిక కళ వేదిక మీద పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన కిషోర్ డాన్స్ బృందం వారు పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలుతో హోరెత్తించినాయి. కార్యక్రమాలను శిల్పారామం పరిపాలన అధికారి ఎస్ కృష్ణ ప్రసాద్ పర్యవేక్షి ంచారు.

# కష్టపడిన కార్యకర్తను పార్టీ ఎప్పటికీ మర్చిపోదు



**సుండుపల్లి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త :**
విజయవాడ మంగళగిరి ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా లోకేష్ కలిసిన సుండుపల్లి టిడిపి మండల మైనార్టీ నాయకులు మొహమ్మద్ రఫీ మరియు తదితరులు కలిసి మంత్రి నారా లోకేష్ కు సుండుపల్లి మండల తెలుగుదేశం పార్టీ పరిస్థితి మరియు ఇతర ప్రదాన సమస్యలపై వివరించి నేను కూడా పార్టీ కోసం కష్టపడ్డాను నాకు కూడా మంచి స్థానం ఇవ్వాలని లోకేష్ ని అడిగిన మహమ్మద్ రఫీ. అందుకు లోకేష్ సానుకులంగా స్పందించి పార్టీ కోసం కష్టపడిన వారిని పార్టీ ఎప్పుడు మర్చిపోదు మీకు త్వరలోనే పార్టీలో మంచి స్థానం కల్పిస్తానని, అధైర్య పడొద్దని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు నారా లోకేష్ హామీ ఇచ్చారని సుండుపల్లి మైనార్టీ నాయకులు మొహమ్మద్ రఫిక్ తెలిపారు.

# కృష్ణాజలాలను పరిశీలించిన జడ్పీటీసీ లతారెడ్డి



కృష్ణా జలాలను పరిశీలిస్తున్న మారెడ్డి లతా రెడ్డి.

**పులివెందుల, సెప్టెంబరు7, ప్రభాత వార్త:**
పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక సమయంలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, నామాల గుండు సమీపంలో హంద్రీనీవా కృష్ణాజలాలను స్వయంగా పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి పరిశీలించా రు.ఈ సందర్భంగా లతా రెడ్డి మాట్లాడుతూ పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కృషి ఫలంగా హంద్రీనీవా నీరు పులివెందుల వరకు చేరిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. రైతుల కోసం సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందనీ ఇకపై పులివెందుల నియోజక వర్గంలో నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేలా కృషి చేస్తాం అని మారెడ్డి లతా రెడ్డి పేర్కొన్నారు. దశాబ్దాల కల అని మాజీ సీఎం జగన్ చేయలేని పనిని ఇప్పుడు మారెడ్డి లతా రెడ్డి చేసి చూపించారు.హంద్రీనీవా నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 100.2 టన్నుల యూరియా మంజూరు

**పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 7ప్రభాతవార్త:**
పోరుమామిళ్ళ మండలంలోని ప్రైవేటు డీలర్స్ కు, రైతు సేవా కేంద్రాలకు 100.2 టన్నుల యూరియా మంజూరు కావడం జరిగింది. అవసరం ఉన్న రైతులు యూరియా ను పొందవచ్చును, ఎవరైనా యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు ఉంటాయి. రైతులు కూడా యూరియా అందదని ఆందోళ అవసరంలేదు. రైతులకు యూరియా ను కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని .అలాగే యూరియా ను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే అమ్మాలి .డిబిటి మిషను లో రైతుల వివరాలు ఎంటర్ చేసి యూరియా బస్తాలు రైతులకు ఇవ్వాలి.అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలి , ప్రతి ఒక రైతు ఎరువులు కొన్న తర్వాత నగదు బిల్లు తీసుకొని భద్రపరచుకోవాలి .ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మాలి పోరుమామిళ్ళ మండలానికి అవసరమైన యూరియా ను వ్యవసాయ శాఖ ద్వారా సరఫరా చేయబడును. యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పోరుమామిళ్ళ సీఐ శ్రీ నివాసులు , సహాయ సంచాలకులు శ్రీ మురళీధర్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి చంద్రమోహన్ రెడ్డి మరియు విజిలెన్స్ సిబ్బంది మొహమ్మద్ రఫీ, ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచడం



# నారా లోకేష్‌ని కలిసిన గన్నే సుబ్బ నరసయ్య



**రాజంపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అవకాశం ఇవ్వడంతో కృతజ్ఞతలు తెలిపేందుకు గన్నే సుబ్బనరసయ్య నాయుడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేషన్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనను గుర్తించి ఈ అవకాశం కల్పించినందున పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. రాజంపేటలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళగా సావధానంగా విని సానుకూలంగా స్పందించి, రాజంపేట అభివృద్ధి, పలు విషయాల పై చర్చించడం జరిగిందని సుబ్బ నరసయ్య తెలిపారు.

# ఇద్దరు మట్కా బీటర్లు అరెస్ట్

**దువ్వూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఇడమడక, ఎర్రబల్లె గ్రామాల్లో ఇద్దరు మట్కా బీటర్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 3200 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా ఈ మట్కా నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో దాడులు జరిపి వారి వద్ద నుంచి సెల్ ఫోన్లను, 3200 రూపాయల నగదును స్వాదినం చేసుకున్నట్లు తెలిపారు. వీరుని మైదుకూరు కోర్ట్ కు హాజరు పరుస్తున్నట్టు తెలిపారు.

# దెబ్బతిన్న సర్వీసురోడ్డు - ఇబ్బందుల్లో ప్రయాణికులు

**సిద్ధవటం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
సిద్ధవటం అటవీ ప్రాంతంలోని కడప, బద్వేల్ రహదారి సాహెబ్ బావి అటవీ బిట్ సమీపాన భారీ వాహనాల రాకపోవడం వల్ల ఆగస్టు 9న రహదారిపై ఉన్న కల్వర్టు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలికంగా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేశారు వాహనాల రద్దీ వల్ల రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారి అవస్థలు పడుతున్న ఆర్ అండ్ బి శాఖ అధికారులు మరమ్మత్తులు చేయడంలో నిరక్ష ్యం వహి స్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు సర్వీస్ రోడ్డుపై దుమ్ము పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులకు ప్రయాణం ఇబ్బందికరంగా మారింది పది రోజుల క్రిందట వర్షాలు రావడంతో వాహనాలు గుంతలలో ఇరుక్కొని పో యినవి దెబ్బతిన్న రహదారిపై బీటీ రోడ్డు వేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు ఇప్పటిలో ఆర్ అండ్ బి అధికారులు కూలిపోయిన కల్వర్టు నిర్మి స్తారని ప్రజలకు నమ్మకం లేదు ఒకవేళ నిర్మించిన ఒక సంవత్స రం పైగా సమ యం పడుతుందని అప్పటివరకు దెబ్బతిన్న సర్వీస్ రోడ్డుపై బిటి రోడ్డు వేయా లని ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికా రులను కోరుతున్నారు.



దెబ్బతిన్న సర్వీసురోడ్డు

# రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు 2025 అందుకున్న శివకుమార్

**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 07 ప్రభాతవార్త :**
నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మోటపోతుల శివకుమార్ అందిస్తున్న సేవలు పలువురుని ఆకట్టుకున్నాయి. కడపలోని శ్రీహరి జూనియర్ కళాశాలలో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం2025. సమావేశంలో రాష్ట్ర సేవా రత్న అవార్డు ల లో భాగంగా పోరుమామిళ్ళకు చెందిన మోటపోతుల. శివకుమార్ రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డును అందుకోవడం జరిగింది.చదువుకునే రోజుల నుండి తను పేదరికం లో ఉన్న తనకున్న దాంట్లో ఎంతో కొంత సహాయం చేస్తూ, పలు దైవ కార్యాలలో పాల్గొంటూ పోరుమామిళ్ల మండలం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి సంస్థ ద్వారా పలు సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి పోరుమామిళ్ల, శ్రీ కాశినాయన, బి.కోడూరు, కలసపాడు మండలం లోని పలు గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, వస్తు సామాగ్రి పంచడం, పోరుమామిళ్ల నందు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి ఆ చుట్టు ప్రక్కల గ్రామాల వారికి ఉచితంగా పరీక్షలు చేసి వారికి మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది. వారు చేసే ఇటువంటి పలు సామాజిక సేవలను గుర్తించి విస్తృతమైన సేవలు అందించడం వలన రాష్ట్రస్థాయి సేవా రత్న అవార్డు ఎన్నికైనందున అతనికి ప్రజా సంకల్ప వేదిక వారి ఆధ్వర్యంలో అవార్డును బహుకరించటం జరిగినది. మీ కృషి అత్యంత అభినయమైనదని ఈ కార్యక్రమం లో ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరే. రంగసాయిరెడ్డి వారి బృందం పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి సేవారత్న అవార్డు అందుకున్న మోటపోతుల శివకుమార్‌కు ఆదివారం పలువురు వారి బంధుమిత్రులు, ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, వారి బంధుమిత్రులు వచ్చు సుబ్రహ్మణ్యం అచ్చయ్య, చోటం శెట్టి శ్రీనివాసులు బుధవారపు వెంకటేశ్వర్లు, దోర్నాల వెంకటేశ్వర్లు విజయ్ కుమార్ ఉపాధ్యాయుడు సురేష్ బాబు, నాగరాజా వ్నల్ల కొండు వెంకటరమణ, తో పాటు పలువురు శివకుమార్ కు అభినందనలు తెలిపారు. రాబోవు రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రస్థాయిలో మరెన్నో అవార్డులు అందుకోవాలని పలువురు ఆకాంక్షి ంచారు

